క్లుప్తంగా

వైఎస్సార్ కంటి వెలుగు పేదలకు వరం



గన్నవరం రూరల్: వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరం అని మాదలవారి గూడెం సచివాలయం కార్యదర్శి కేవీ రాజశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామస్తులకు వైఎస్సార్ కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మల్లిఖార్జున్ రోగులను పరీక్షించారు. ఉచితంగా కళ్లజోళ్లు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల వద్దకే సేవలను తెచ్చి వారి ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 30 మందికి కంటి పరీక్షలు జరిగాయి. ఏఎన్ఎం పి.మేరిగ్రేస్, ఆశా శివరాణి, మల్లీశ్వరి, వైద్య సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం



కేసరపల్లి(గన్నవరం): మండలంలోని కేసరపల్లిలో మృతి చెందిన నెర్సు లక్ష్మమ్మ కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం కింద తక్షణ సాయం రూ.10 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు సోమవారం గ్రామ సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీమౌనిక చేతుల మీదుగా లక్ష్మమ్మ కుమార్తె ఆదిలక్ష్మికి నగదును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ..మిగిలిన రూ.90 వేలు వైఎస్సార్ బీమా పథకం నగదును కూడా లక్ష్మమ్మ కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం త్వరితగతిన జమ చేస్తుందన్నారు. వార్డు సభ్యుడు మూల్పూరు మాధవన్, సచివాలయ సిబ్బంది జయదుర్గాప్రసాద్, వలంటీర్ కొడాలి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



గన్నవరం: మండలంలోని దావాజిగూడెంలో రాష్ట్ర నూర్ భాషా, దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. సంఘం అధ్యక్షుడు పులిమద్ది చిన్నమస్తాన్ నేతృత్వంలో గన్నవరం, దావాజిగూడెం, పామర్తినగర్, అల్లాపురం గ్రామాలకు చెందిన ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నమస్తాన్ మాట్లాడుతూ..నూర్ భాషాలు, దుదేకులు, ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం తమ సంఘం పనిచేస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు పిరాంబి, సంఘ నేతలు మహమ్మద్ బాజి, హుస్సేన్, డీ ఖాసీం పాల్గొన్నారు.

అరుణాచలానికి ఆర్టీసీ బస్సులు

ఉయ్యూరు: తమిళనాడులోని ప్రసిద్ధ అరుణాచలం పుణ్యక్షేత్రానికి ఉయ్యూరు ఆర్టీసీ డిపో నుంచి బస్సు సర్వీసు నడుపుతామని డిపో మేనేజరు కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ తెలిపారు. స్థానిక విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రతి పౌర్ణమికి అరుణాచలం కు ఉయ్యూరు నుంచి భక్తులు గిరిప్రదక్షిణ చేసుకునేందుకు వీలుగా సర్వీసులు నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 4 నుంచి సర్వీసు అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రతి పౌర్ణమికి రాత్రి 8 గంటలకు ఉయ్యూరు బస్టాండు నుంచి బస్సు బయలుదేరుతుందన్నారు. శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ మీదుగా అరుణాచలం చేరుకుంటుందన్నారు. టిక్కెట్ ధర సూపర్ లగ్జరీ బస్సు రూ.3 వేలుగా నిర్ణయించామన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు.

ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

పెనమలూరు: కానూరులో ఇంటర్ విద్యార్థిని అదృశ్యమైన సంఘటనపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ ఆర్.గోవిందరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బంటుమిల్లికి చెందిన వ్యక్తి కుమార్తె (17) కానూరు ప్రైవేటు ఆకాడమీలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతుంది. ఆమె సోమవారం కాలేజీ హాస్టల్ నుంచి అదృశ్యమైంది. ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

పోషకాహారం తీసుకోవాలి

ఉంగుటూరు: పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం వలన రోగాలు దరిచేరవని ఎంపీపీ వి.సరోజిని అన్నారు. తేలప్రోలు సెక్టార్‌లో పోషకాహార పక్షోత్సవాల్లో భాగంగా ఉంగుటూరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సరోజిని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోషకాహారం లోపం వలన తల్లులు, కిశోర బాలికలు రక్తహీనతకు గురవుతున్నారని, దీని నివారణకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంపూర్ణ పోషణ పథకం ద్వారా చర్యలు తీసుకున్నారన్నారు. పోషకాహారం అందరికీ అందేలా చూద్దాం, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ కోసం కలసి కట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిరావు, సీడీపీఓ వెంకటలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మాదేవి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వింత శంకర్‌రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యేలు కొలుసు పార్థసారథి, కైలే అనిల్‌కుమార్
- కంకిపాడులో ఆసరా నమూనా చెక్కు పంపిణీ
- సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కంకిపాడులో ఆసరా నమూనా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యేలు పార్థసారథి, అనిల్‌కుమార్

కంకిపాడు: మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. కంకిపాడు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో వైఎస్సార్ ఆసరా 3వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మహిళా ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ డైరెక్టర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ఆసరా సభను ప్రారంభించారు. ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి సాధిస్తే కుటుంబాలు అభ్యున్నతి సాధిస్తాయనే నమ్మకంతో వినూత్న పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పెనమలూరు నియోజకవర్గంలో ప్రజలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1590 కోట్లులబ్ధి చేకూరిందన్నారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 98 శాతం మేర అమలు చేసి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న నేత సీఎం జగన్ అని అన్నారు. సీఎం జగన్ చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు. 1209 సంఘాలకు రూ. 11.29 కోట్ల చెక్కును అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఏఎంసీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు, వైస్ ఎంపీపీ కలపాల ప్రకాష్, కమ్మ, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు రామినేని రమాదేవి, నందిపాటి బిందుమాధవి, సర్పంచ్ బాకీ రమణ, జగనన్న సచివాలయాల మండల ఇన్‌చార్జి రాచూరి చిరంజీవి, అగ్రిబోర్డు చైర్మన్ చాట్ల విజయ్‌బాబు, మాజీ చైర్మన్ నత్తా వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ చిట్టూరి ప్రసాద్, సీహెచ్‌సీ చైర్మన్ మేదంద్రావు కుటుంబరావు, డీఆర్‌డీఏ ఏసీ రంగారావు, వైఎస్సార్ సీపీ నాయకులు నెరుసు సతీష్, మాదు వసంతరావు, వెంకటేశ్వరరావు, నకరికంటి శేఖర్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉయ్యూరు: అక్కచెల్లెమ్మలకు ఆసరాగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. ఉయ్యూరు పట్టణంలోని ప్రధాన సెంటరులో ఉయ్యూరు పట్టణం, మండలంలోని అన్ని డ్వాక్రా సంఘాలకు ఆసరా చెక్కు మంగళవారం అందజేశారు. మండలంలోని 13,277 మందికి రూ 12.68 కోట్లు చెక్కులు రూపంలో అందించారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలకు దశలవారీ రుణమాఫీ చేసి ఆర్థిక స్వావలంభన కల్పించిందన్నారు. మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ (నాని), ఎంపీపీ చీలి కల్పన, వైస్ చైర్మన్‌లు సోలే సురేష్‌బాబు, అర్షతున్నీసా బేగం, ఏఎంసీ చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు దాసే రవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులపాటి రామచంద్రరావు, ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రి చైర్మన్ జంపాన కొండలరావు, ఎంపీడీఓ విమాదేవి, కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

పేద కుటుంబాలను ఆదుకున్న జగనన్న

- ఎమ్మెల్యే పార్థసారథితో లబ్ధిదారులు
- తాడిగడప మున్సిపాలిటీలో గడప గడపకు మన ప్రభుత్వం



తాడిగడపలో ఎమ్మెల్యే పార్థసారథితో మాట్లాడుతున్న లబ్ధిదారులు

పెనమలూరు: పేద కుంటబాలను జగనన్న ఆదుకున్నారు..ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు అండగా ఉన్నాయని పి.శివాజి, స్థానిక లబ్ధిదారులు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి తాడిగడప మున్సిపాలిటీ పరిధి శ్రీనగర్ కాలువ కట్టపై పర్యటించారు. ప్రభుత్వం పేదలకు అందించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్ పంపిణీ చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో పేదలను పట్టించుకోలేదన్నారు. రానున్న కాలంలో కూడా జగనన్నే తమకు సీఎంగా ఉండాలని కోరారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని, రోడ్డు ఆక్రమణలు తొలగించాలని, కొత్తగా సీసీ రోడ్డు వేయాలని స్థానికులు కోరారు.

అన్నివర్గాలకు న్యాయం..

జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. గ్రామ సచివాలయాలు, వలంటీర్లు నిత్యం అందుబాటులో ఉంటారని ప్రజలకు ఏ సమస్య వచ్చినా అధికారులు, పార్టీ నేతల దృష్టికి తీసుకురావాలని సూచించారు. శ్రీనగర్ కట్ట ప్రాంతంలో వాటర్ ట్యాంకు నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్.ప్రకాశరావు, పార్టీ నేతలు నర్రాచంటి, వెలిశిల ప్రసాద్, కటికల క్రిష్టోఫర్, అంగిరేకుల సీతారామయ్య, తాళ్ల నరేంద్ర, నాగరాజు, పి.సాంబయ్య, పి.వెంకన్న, ఖాదర్‌బాషా, జిన్నా, తుమ్మల వరదీష, వేమూరి బాలకృష్ణ, నల్లమోతు జీవన్, కిషోర్ పలువురు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు రూ.2 కోట్ల నిధులు

- మంజూరు చేసిన సీఎం జగన్
- ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ వెల్లడి

గన్నవరం: నియోజకవర్గంలో పలు కీలకమైన అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి నిధులు రూ.2 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ఆవశ్యకతను వివరించగా వెంటనే స్పందించి నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ నిధుల్లో తేలప్రోలులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎస్ఎస్.ట్యాంక్ నిర్మాణానికి రూ.30 లక్షలు, హనుమాన్‌జంక్షన్‌లో కాపు కల్యాణ మండపం నిర్మాణానికి రూ.25 లక్షలు, గన్నవరంలోని బీసీ కాలనీలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అదే విధంగా గన్నవరంలోని ఇస్లాంపేట, ఓసీ బ్రాహ్మణ, బీసీ ఏరియా, వీఎన్.పురంలో పద్మశాలీలు, తెంపల్లి బీసీ కాలనీ, సింగన్నగూడెం బీసీ ఏరియాల్లో రూ.10 లక్షల చొప్పున ఆరు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రూ.60 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇందుపల్లిలో పైపులైన్ విస్తరణకు రూ.10 లక్షలు, ఆముదాలపల్లి, కొయ్యగూరపాడులో తాగునీటి పథకాల మరమ్మతులకు రూ.10 లక్షలు, కె.సీతారాంపురంలోని ఎస్సీ కాలనీ మీదుగా వెళ్తున్న 11 కేవీ విద్యుత్ లైన్ మార్చడానికి రూ.5 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. రామవరప్పాడులో కాపు, తూర్పు కాపులకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి మరో రూ.50 లక్షల నిధులు కేటాయించినట్లు వివరించారు. నియోజకవర్గంలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించిన సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆయిల్‌పామ్ తోట దగ్ధం

రూ.7 లక్షల విలువైన పంట నష్టం



హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం వీరవల్లిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మూడున్నర ఎకరాల్లో ఆయిల్‌పామ్, అంతర పంటగా ఉన్న చెరుకు పూర్తిగా దగ్ధమయ్యాయి. రంగన్నగూడెంకు చెందిన రైతులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, చిలకపాటి శ్రీనివాసరావు, ఆళ్ల శివశంకరరావుల పొలాల్లో ఈ అగ్నిప్రమాదం సంభవించటంతో దాదాపు రూ.7 లక్షల పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేశారు. పంట పొలాల్లోని 11 కేవీ విద్యుత్ లైన్ షార్ట్ సర్క్యూట్ కావటంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీన్ని గుర్తించిన రైతులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. బాధిత రైతులు అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించటంతో గన్నవరం ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



హనుమాన్‌జంక్షన్ రూరల్: విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగి ఉండాలని ఉషా రామ ఇంజినీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీహరిబాబు అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లిలోని ఎంపీపీ స్కూల్‌లో విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, స్టేషనరి సామగ్రిని మంగళవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పాఠశాలలోని 52 మంది విద్యార్థులకు వీటిని అందజేశారు. విద్యార్థుల్లో సేవా దృక్పథం, సామాజిక బాధ్యత పెంపొందించటానికి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. సర్పంచ్ పిల్లా అనిత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తురక పుల్లయ్య పాల్గొన్నారు.

వీధిలైట్లకు మరమ్మతులు

గన్నవరం రూరల్: మండలంలోని తెంపల్లి గ్రామంలో వీధిలైట్లు బాగుచేసే కార్యక్రమం సర్పంచ్ కొలుసు శిరీష పర్యవేక్షణలో మంగళవారం జరిగింది. గ్రామంలో వెలగని వీధిలైట్లను వలంటీర్‌ల సహాయంతో ఎప్పటికప్పుడు నమోదు చేయిస్తున్నారు. వాటిని బాగుజేయించి గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తెంపల్లి, శివారు బల్లిపర్రు గ్రామంలో సైతం నిరంతరం వీధి లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి జేవీ నామేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం

ఎంపీపీ సరోజిని



మహిళలకు ఆసరా నమూనా చెక్కు అందజేస్తున్న ఎంపీపీ సరోజిని

ఉంగుటూరు: మహిళల ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎంపీపీ వడ్లమూడి సరోజిని అన్నారు. ఉంగుటూరు జెడ్పీ హైస్కూల్ ఆవరణలో మూడో విడత వైఎస్సార్ ఆసర సంబరాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత పాలకులు మహిళల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు నటించారని, మహిళల ఆర్థిక అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నేత జగనన్న అని అన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేస్తానని మహిళలు మోసం చేసిందన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ అంజనీకుమారి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు గొసానీ, వైస్ ఎంపీపీలు వీరంకి కుసుమ, చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వింత శంకర్‌రెడ్డి, గుడిసే బాలస్వామి, సర్పంచ్ వరప్రసాద్, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

భూగర్భజలాల సంరక్షణ అందరి బాధ్యత

భూగర్భజల శాఖ డీడీ విజయ్ కుమార్



మాట్లాడుతున్న డెప్యూటీ డైరెక్టర్ విజయ్ కుమార్

హనుమాన్‌జంక్షన్ రూరల్: భూగర్భ జలాలను సంరక్షించటం, పొదుపుగా వినియోగించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని భూగర్భ జలశాఖ డెప్యూటీ డైరెక్టర్ కె.ఈ.విజయ్ కుమార్ అన్నారు. బాపులపాడు మండలం మడిచర్లలోని రైతు భరోసా కేంద్రం ప్రాంగణంలో రైతులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థులతో భూగర్భ జల వనరులు, స్థితిగతులు, పర్యవేక్షణ, స్థిరమైన అభివృద్ధి అనే అంశాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డెప్యూటీ డైరెక్టర్ కె.ఇ.విజయ్ కుమార్ మాట్లాడుతూ భూగర్భ జలాలను పొదుపుగా వినియోగించాలని సూచించారు. రైతులు సాగునీటి పద్ధతుల్లో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్స్ వంటి ఆధునిక విధానాలను అవలంబించాలన్నారు. భూగర్భ జలాల వృథాను అరికట్టాలని కోరారు. ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత, ప్రతి రైతు పొలంలో పంట కుంటలను నిర్మించుకోవటం వల్ల భూగర్భజలాలు వృద్ధి చెందుతాయని చెప్పారు. జిల్లా భూగర్భజల అధికారి డి.విజయవర్ధనరావు మాట్లాడుతూ రైతులు భూగర్భజల యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ హైడ్రో జియాలజిస్టు యు.చిరంజీవి, ఏపీడీలు ఎం.సుగుణరావు, శివ నాగేశ్వరరావు, సర్పంచ్ అజ్మీరా శాంతమ్మ, పీఏసీఎస్ చైర్మన్ పుట్టా మదన్ మోహన్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు అజ్మీరా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

డీవైఈవో రవిప్రకాష్

హనుమాన్‌జంక్షన్ రూరల్: ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువులో రాణించాలని గుడివాడ ఉప విద్యాశాఖాధికారి రవి ప్రకాష్ అన్నారు. బాపులపాడు మండలం రామన్నగూడెంలోని జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు, పాఠశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీవైఈవో రవి ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి రానున్న పబ్లిక్ పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యతోనే భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోగలమని చెప్పారు. పచ్చని, ప్రశాంత వాతావరణంతో పాఠశాల ప్రాంగణం ఎంతో ఆహ్లాదకరంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సర్పంచ్ రెడ్డి వీరాంజనేయులు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ శాంతకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.శ్రీనివాసరావు, ఇతర ఉపాధ్యాయులు ఎంవీ సుబ్బారావు, దయాల శామ్యూల్ ప్రసాద్, జి.శ్రీనివాసరావు, కె.అనిల్, డి.కేజీయమ్మ, ఎస్.లక్ష్మి, యు.సరళ, ఎన్.సుభాషిణి పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజమే లక్ష్యంగా పాలన

ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి



కంకిపాడులో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

కంకిపాడు: ఆరోగ్య సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. కంకిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను తయారుచేసి ప్రదర్శించారు. ప్రదర్శనను ఎమ్మెల్యే పార్థసారథి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యత, రుచిని పరిశీలించారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార పంపిణీకి ప్రభుత్వం సమర్థంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఏఎంసీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు, సర్పంచ్ బాకీ రమణ, ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి, కమ్మ, ఉమెన్‌ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు రామినేని రమాదేవి, నందిపాటి బిందుమాధవి, సీడీపీఓ కె.బి.సుకన్య, ఇన్‌చార్జి ఎంపీడీఓ దుర్గా ప్రసాద్, తహసీల్దార్ టీవీ సతీష్, ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన

పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీ పరిధి కాలువ కట్టలపై మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ ఎస్.ప్రకాశరావు తెలిపారు. ఆయన మంగళవారం వసంతనగర్ ప్రాంతంలో రూ.40 లక్షలతో 90 వేల టీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ కాలువ కట్టలకు డైరెక్టు బోర్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. అయితే డైరెక్టు బోరు నీరు చాలినంతగా అందక పోవటం, నీరు నాణ్యతగా లేకపోవటంతో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి ఆదేశాలతో కాలువ కట్ట ప్రజలకు తాగునీరు సమస్య శాశ్వతంగా పరిష్కారం చేయటానికి వాటర్ ట్యాంకు నిర్మాణం చేసి కృష్ణానది జలాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రాజారావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శ్రీతేజ, వైఎస్సార్ సీపీ నేతలు నర్రాచంటి, చుండూరు శేఖర్‌బాబు, వేమూరి బాలకృష్ణ, ఈదా రాజేష్, తాళ్ల నరేంద్ర, నరేష్, క్రిష్టోఫర్, షేక్ ఖాదర్ బాషా, పీజె.కిషోర్, నల్లమోతు జీవన్, ఎస్.కిషోర్ పలువురు పాల్గొన్నారు.

జోనల్ పోటీల్లో బాడీబిల్డర్ల ప్రతిభ



జోనల్ పోటీలో గెలుపొందిన బాడీ బిల్డర్లు

పెనమలూరు: ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్ క్రీడాకారులు జోనల్ బాడీ బిల్డింగ్ పోటీల్లో ఘన విజయం సాధించారు. బాడీ బిల్డింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఈదా రాజేష్, అధ్యక్షుడు బత్తుల మనోహర్, కార్యదర్శి తాళ్లూరి అశోక్ మంగళవారం వివరాలు తెలిపారు. ఈ నెల 26వ తేదీన కాకినాడలో జరిగిన జోనల్ స్థాయి బాడీబిల్డింగ్ పోటీల్లో ఉమ్మడి కృష్ణా జిల్లా క్రీడాకారులు సత్తాచాటారన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులు.. 65 కేజీల విభాగంలో వై.శ్రీకాంత్‌కు సిల్వర్ మెడల్, 70 కేజీల విభాగంలో టి.పవన్‌తేజకు గోల్డుమెడల్, ఇదే విభాగంలో కె.తేజకు సిల్వర్ మెడల్ వచ్చిందన్నారు. 75 కేజీల విభాగంలో కె.కొండల్‌కు గోల్డు మెడల్, 85 కేజీల విభాగంలో జి.సతీష్‌కు సిల్వర్ మెడల్, మెన్స్ ఫిజిక్‌లో దినేష్ పతకం సాధించాడని వివరించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను కానూరు అశోక్ జిమ్‌లో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు అన్నే శ్రావణ్‌కుమార్, ఖాదర్‌బాషా, అసోసియేషన్ సభ్యులు సీహెచ్.రాజు, పి.నాగేశ్వరరావు, రెహమాన్, ఎస్.శ్రీను, షాజిత్, ప్రదీప్ పలువురు పాల్గొన్నారు.

కాలువ కట్టపై పైప్‌లైన్ నిర్మాణం



పైప్‌లైన్ పనులు చేస్తున్న కార్మికులు


పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీ వసంతనగర్ కాలువ కట్ట నివాసితులకు తాగునీటి సమస్య రావటంతో పైప్‌లైన్ పనులు వెంటనే చేపట్టారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధి వసంతనగర్‌లో ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి గత రెండు రోజుల క్రితం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అయితే తమ ప్రాంతంలో కుళాయిలో నీరు సక్రమంగా రావటం లేదని, సమస్య వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరారు. దీంతో ఎమ్మెల్యే పార్థసారథి వెంటనే స్పందించి మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. లక్షలతో మంగళవారం వెంటనే పైప్‌లైన్ పనులు మున్సిపాలటీ చేపట్టింది. పైప్‌లైన్ పని పూర్తి చేస్తే కానూరు నుంచి వసంతనగర్‌కట్టకు తాగునీరు సరఫరా జరుగుతుంది. ఎమ్మెల్యే సమస్యపై వెంటనే స్పందించినందుకు స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి గడపకూ సంక్షేమం సీఎం జగన్ ఘనత

జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి

గన్నవరం రూరల్: సంక్షేమాన్ని ప్రతి గడపకు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చెందిందని జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి అన్నారు. మంగళవారం రాత్రి చిక్కవరం గ్రామంలో గృహ సారథులు, సచివాలయం కన్వీనర్ల సమావేశం మండల కన్వీనర్ కైలే శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగనన్న అన్న స్ఫూర్తిని ప్రజల్లో నింపాలన్నారు. పాలనా కాలంలో సీఎం పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం చేసిన పథకాల ప్రగతిని వివరించాలన్నారు. రాబోయే కాలంలో ప్రతి ఒక్కరు వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి, సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని, ఆ మేరకు అందరం కృషి చేద్దామని చెప్పారు. సర్పంచ్ అన్నే లక్ష్మణరావు, మండల పార్టీ అధ్యక్షుడు పడమట సురేష్, నాయకులు చిట్టినేని జోజిబాబు, తిరివీధి రంగారావు, రేవూరి శివరామకృష్ణ, జంపన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయంలో స్వరూపానందేంద్రకు వీడ్కోలు



ఎయిర్‌పోర్ట్‌లో స్వామిజీకి వీడ్కోలు పలుకుతున్న భక్తులు

గన్నవరం: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం (గన్నవరం)లో మంగళవారం విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామిజీకి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. విజయవాడలోని ముత్యాలంపాడులో జరిగిన కోటి రుద్రాక్ష అభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన తిరిగి వైజాగ్ వెళ్లేందుకు గన్నవరం విమానాశ్రయానికి వచ్చారు. విమానాశ్రయంలో ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పి.గౌతమ్‌రెడ్డి, గజల్ శ్రీనివాస్, పలువురు భక్తులు, తదితరులు ఆయనకు వీడ్కోలు పలికారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

పెనమలూరు డివిజన్

90105 77706 (ఉయ్యూరు)
99122 20539 (పెనమలూరు)
90102 10382 (గన్నవరం)

Office mail : sakshiads@gmail.com